చాప్టర్ 11

# క్లైయిములు

| ఛాప్టర్‌లోని విషయాలు | సిలబస్‌లో నేర్చుకునే లక్ష్యాలు |
|---|---|
| నేర్చుకునే లక్ష్యాలు | |
| పరిచయం | |
| కీలక పదాలు | |
| A) చట్టబద్ధమైన క్లైయింకు ఆవశ్యకమైనవి | 11.1 |
| B) క్లైయిం ఏ పరిస్థితులలో ఎందువల్ల చెల్లుబాటు కాదు | 11.2 |
| C)మరణం తరువాత విధులు మరియు డాక్యుమెంటరీ రుజువు | 11.3, 11.4 |
| D) క్లైయింల చెల్లింపు | 11.5 |
| E) మోసపూరితమైన క్లైయింలు | 11.6, 11.7 |
| F) చెల్లని, చెల్లుబాటు కాజాలని క్లైయింలు | 11.8 |
| కీలకాంశాలు | |
| ప్రశ్నలు – సమాధానాలు & స్వీయ పరీక్షా ప్రశ్నలు – సమాధానాలు | |

**నేర్చుకునే లక్ష్యాలు**

ఈ ఛాప్టర్ అధ్యయనం చేసిన తరువాత, మీకు ఈ దిగువ విషయాల్లో అవగాహన లభిస్తుంది

- క్లెయింను నిర్వచించడం
- విభిన్న రకాల క్లెయింలను గుర్తించడం
- ఒక క్లెయిం చెల్లుబాటు కావడానికి ఆవశ్యకమైన పత్రాల గురించి చర్చించడం
- చెల్లుబాటు కాని క్లెయింలను గుర్తించడం
- డెత్ క్లెయింను చెల్లించడం కోసం దాఖలు చేయాల్సిన డాక్యుమెంట్ల జాబితా
- ఎర్లీ డెత్ క్లెయింలను వివరించడం
- మెచ్యూరిటీ, సర్వైవల్ మరియు డెత్ క్లెయింల ప్రక్రియను వివరించడం
- క్లెయింలను చెల్లించడానికి ఐఆర్‌డిఏ ప్రతిపాదించిన మార్గదర్శకాలను గుర్తు చేసుకోవడం
- మోసపూరితమైన క్లెయిం చెల్లించడం వలన జరిగే పర్యవసానాలు
- చెల్లని మరియు చెల్లుబాటుకాని ఒప్పందాల మధ్య తేడాను వివరించడం
- జీవిత బీమాలో వివాదరహిత నియమాన్ని వివరించడం

**గమనిక :** ఈ చాప్టర్ లోని ప్రశ్నలకు సమాధానాలు చాప్టర్ చివరిలో ఇవ్వబడ్డాయి.

## <u>పరిచయం</u>

జీవిత బీమా పాలసీకి సంబంధించి కొనుగోలు నిర్ణయం తీసుకున్నప్పుడు, ఖాతాదారులు దిగువ పేర్కొన్న పలు అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు.

- ఉత్పత్తి యొక్క ధర
- ఉత్పత్తి యొక్క లక్షణాలు
- ఇతర బీమా మరియు పెట్టుబడి ఉత్పత్తులతో పోలిస్తే ఈ ఉత్పత్తి ద్వారా లభించనున్న ప్రతిఫలం
- పాలసీ యొక్క కాలవ్యవధి, ప్రీమియం చెల్లింపులు, లిక్విడిటీ మొదలైన వాటికి సంబంధించిన సరళత్వం
- ఉత్పత్తి ద్వారా లభించే పన్ను సౌలభ్యాలు మరియు
- కంపెనీ ద్వారా అందించబడే కస్టమర్ సేవలస్థాయి

ఈ అన్ని కారకాలు కీలక పాత్ర పోషిస్తాయి, కానీ ఒక ముఖ్యమైనది, మరియు అతి తక్కువ మంది దృష్టి సారించేది, ఏమిటంటే, క్లెయింల సెటిల్‌మెంట్‌లో బీమా కంపెనీ వ్యవహరించే తీరు. పాలసీదారుని యొక్క జీవితకాలంలో, నామిని/లబ్ధిదారుడు/ అసైనీ బీమా కంపెనీ నుండి నిర్దిష్ట సమయంలో ఎంతో తేలిగ్గా క్లెయింను పొందలేనట్లయితే, ఆ బీమా ఉత్పత్తి ఏవిధంగా మంచిదని చెబుతాం? ఒక పాలసీ క్లెయింకు వచ్చినప్పుడే, బీమా కంపెనీ మరియు ఆ బీమా ఉత్పత్తి నిజమైన పరీక్షను ఎదుర్కొంటాయి. దురదృష్టకరమైన ఘటన జరుగుతుందనే భయాందోళనతోనే వ్యక్తులు బీమాను తీసుకుంటారు. తీసుకున్న బీమా యొక్క అసలు విలువ క్లెయింలు ఏ విధంగా చెల్లించబడ్డాయి అన్న దాని ఆధారంగానే వ్యక్తులు నిర్ధారిస్తారు.

ఐఆర్‌డిఎ క్లెయింల సెటిల్‌మెంట్‌కు సంబంధించి మార్గదర్శకాలను రూపొందించింది. క్లెయిం చేయబడినప్పుడు, ఎంత త్వరగా అది సెటిల్ చేయబడుతుందనేది, ఆయా కంపెనీలు మరియు వాటిలో క్లెయింల వ్యవహారాలను చూసే ఉద్యోగులు ఎంత వేగంగా మరియు సమర్థంగా క్లెయింల పట్ల స్పందిస్తున్నారనే దానిపై ఆధారపడి ఉంటుంది. వారి యొక్క క్లెయింల నిష్పత్తి( వచ్చిన వంద క్లెయింల్లో వారు ఎన్ని క్లెయింలను పరిష్కరించారు) అనేది కూడా బీమా కంపెనీ పనితనాన్ని, సామర్థ్యాన్ని నిర్ధారించే ఒక ప్రామాణికంగా చెప్పవచ్చు. కనుక క్లెయింల హ్యాండిలింగ్ మరియు చెల్లింపు అనేది ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్న అంశంగా ఉంటుంది.

ఈ ఛాప్టర్‌లో, బీమా ఏజెంట్‌గా క్లెయింలు, వాటి రకాలు మరియు వాటి యొక్క చెల్లింపుల గురించి, చట్టబద్ధమైన క్లెయింలు, మరియు చట్టబద్ధం కాని క్లెయిల గురించి, మరియు మీ ఖాతాదారుని యొక్క పాలసీలు క్లెయిం చేయబడితే ఏమి చేయాలో కూడా మీరు నేర్చుకుంటారు.

| కీలకపదాలు | | | |
|---|---|---|---|
| ఈ ఛాప్టర్‌లో దిగువన పదాలు మరియు భావనలకు సంబంధించిన వివరణలను అందించాం: | | | |
| క్లెయిం | మెచ్యూరిటీ క్లెయిం | సర్వైవల్ బెనిఫిట్ చెల్లింపు | డెత్ క్లెయింలు |
| చెల్లుబాటు అయ్యే క్లెయిం | అమల్లో లేని పాలసీ | పాలసీ నియమనిబంధనలను అతిక్రమించడం | మోసపూరితమైన క్లెయిం |
| క్లెయిం పత్రాలు | ఎర్లీ డెత్ క్లెయిం | మరణాన్ని ఊహించడం | చెల్లని ఒడంబడికలు |
| చెల్లక పోయే అవకాశం ఉన్న ఒడంబడికలు | వివాదరహిత ఒప్పందాలు | హక్కుదారుని స్టేట్‌మెంట్ | రైడర్ లాభాలు |
| ప్రీమియంను తిరిగి ఇవ్వడం(ఆర్‌వోపి) | | టర్మినల్ బోనస్ | |

## A. చట్టబద్ధమైన క్లెయింకు అవసరమైనవి

చట్టబద్ధమైన క్లెయింకు అవసరమైన వాటిని చర్చించే ముందు క్లెయిం అంటే ఏమిటి? మరియు విభిన్న రకాల క్లెయింలను మనం ముందుగా తెలుసుకుందాం.

### A1 క్లెయిం అనగానేమి?

బీమా పాలసీ యొక్క ఒడంబడికలో బీమా కంపెనీ వాగ్ధానం చేసిన దాన్ని నెరవేరాల్చలని చేసే డిమాండే క్లెయిం. తరువాత బీమా కంపెనీ ఒడంబడికలో తన పాత్రను నెరవేర్చాల్సి ఉంటుంది, అంటే, క్లెయిం చెల్లింపునకు సంబంధించిన అన్ని ఆవశ్యకతలు మరియు పరిస్థితులకు సంబంధించి తనకు తాను సంతృప్తి చెందిన తరువాత క్లెయింను చెల్లించడం.

ఈ సెక్షన్‌లో మనం మూడు ప్రధాన క్లెయిములయిన మెచ్యూరిటీ, డెత్ మరియు రైడర్ బెనిఫిట్ల క్లెయింల గురించి తెలుసుకుందాం.

## A2 మెచ్యూరిటీ క్లెయింలు

కొన్ని జీవిత బీమా పథకములు, ఎండోమెంట్ పాలసీలు, హోల్ లైఫ్ పాలసీల్లో, పాలసీ యొక్క చివరలో బీమా చేసినవ్యక్తికి నిర్దిష్ట మొత్తం చెల్లించేందుకు బీమా కంపెనీలు వాగ్దానం చేస్తాయి. పాలసీ దారుడు, పాలసీ యొక్క కాలవ్యవధి మొత్తం జీవించి ఉన్నట్లయితే, ఇవ్వబడే మొత్తాన్ని మెచ్యూరిటీ బెనిఫిట్ లేదా మెచ్యూరిటీ క్లెయిం మొత్తం అని అంటారు. మెచ్యూరిటీ సమయంలో చెల్లించే మొత్తం, బీమా చేసిన మొత్తం ప్లస్ పొందిన బోనస్‌లు మైనస్ ఏదైనా ప్రీమియం బకాయిలు మరియు వాటిపై వడ్డీగా ఉంటుంది.

కొన్ని సందర్భాల్లో పాలసీ సమయంలో చెల్లించిన ప్రీమియంలను మెచ్యూరిటీ సమయంలో తిరిగి చెల్లిస్తారు. కొన్ని బీమా కంపెనీల  ద్వారా అందించే ఇలాంటి పథకాలను రిటర్న్ ఆఫ్ ప్రీమియం(ఆర్‌వోపి) ప్లానులు అని పిలుస్తారు.

**ఉదాహరణ**

అజయ్ ముప్పై సంవత్సరాల కాలవ్యవధి కలిగిన, రూ.25లక్షలకు ఎండోమెంట్ పాలసీని కొనుగోలు చేశాడు.ఈ పథకం యొక్క నియమాల ప్రకారం, ఒకవేళ అజయ్ పాలసీ యొక్క కాలవ్యవధి అయిన 30 సంవత్సరాలు జీవించి ఉండి, ప్రీమియంలు అన్నీ చెల్లించినట్లయితే, బీమా కంపెనీ మెచ్యూరిటీ బెనిఫిట్ మొత్తం లేదా మెచ్యూరిటీ క్లెయిం రూ. 25లక్షలతోపాటు పొందిన బోనస్‌లు (ఏమైనా ఉంటే) కలిపి చెల్లిస్తుంది.

మెచ్యూరిటీ సమయంలో బీమా కంపెనీ, ప్రతిఏడాది ప్రకటించే బోనస్‌లతో పాటు ఒకేసారి ఇచ్చే టెర్మినల్ బోనస్‌ను సైతం చెల్లిస్తుంది. పాలసీదారుడు, పాలసీని పూర్తికాలం కొనసాగించేవిధంగాను,ప్రీమియంలను క్రమం తప్పకుండా చెల్లించినందుకు ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను చెల్లిస్తుంది.

టెర్మినల్ బోనస్‌ను ఫైనల్ ఎడిషనల్ బోనస్(ఎఫ్ఎబి) లేదా లాయల్టీ లేదా నిరంతరత బోనస్ అని కూడా అంటారు. కొన్ని బీమా కంపెనీలు దీన్ని పాలసీ యొక్క ప్రారంభంలో నిర్ధారిస్తాయి లేదా ప్రత్యామ్నాయంగా పాలసీ యొక్క కాలవ్యవధిలో కంపెనీ యొక్క ఆర్థిక పనితీరుపై ఆధారపడి నిర్ణయిస్తాయి. నిర్దిష్ట కాలవ్యవధిలో ప్రీమియంలు చెల్లించిన వారికి మాత్రమే(సాధారణంగా కనీసం పదిహేను సంవత్సరాలు) ఈ చెల్లింపులు జరుపబడతాయి.

యులిప్‌ల విషయంలో బీమా కంపెనీ, మెచ్యూరిటీ సమయంలో ఫండ్ విలువను(లేదా కొన్ని సందర్భాల్లో ఫండ్ విలువ మరియు బీమా చేసిన మొత్తం) చెల్లిస్తుంది, పాలసీ యొక్క గడువు ముగిసిన తరువాత లేదా మనీ బ్యాక్ పాలసీలో, పాలసీ యొక్క గడువు కాలంలో సర్వైవల్ బెనిఫిట్లు మినహాయించి చెల్లించబడతాయి,

## A2 Aసర్వైవల్ బెనిఫిట్ పేమెంట్‌లు

జీవిత బీమా కంపెనీ తన యొక్క మనీ బ్యాక్ పాలసీల్లో, పాలసీ కాలవ్యవధిలో ముందుగా నిర్ణయించబడిన నిర్దిష్ట సమయాల్లో, నిర్దిష్ట మొత్తాలను చెల్లిస్తుంది.ఈ చెల్లింపులను సర్వైవల్ బెనిఫిట్లు అని అంటారు.

**ఉదాహరణ**

అజయ్ ఇరవై సంవత్సరాలకు ఇరవై లక్షల మొత్తానికి మనీ బ్యాక్ పాలసీని కొనుగోలు చేశాడు. సర్వైవల్ బెనిఫిట్‌గా ప్రతి ఐదు సంవత్సరాలకు బీమా చేసిన మొత్తంలో ఇరవైఐదు శాతం చెల్లించేట్లుగా బీమా కంపెనీ వాగ్దానం చేసింది. ఇటువంటి సందర్భంలో బీమా కంపెనీ అజయ్‌కు ఐదు, పది, పదిహేను మరియు 20వ సంవత్సరంల చివర ఐదు లక్షల రూపాయల వంతున సర్వైవల్ బెనిఫిట్ క్రింద చెల్లిస్తుంది. ఒకవేళ పాలసీ లాభసహిత పాలసీ అయితే బీమా కంపెనీ జమ చేయబడ్డ బోనస్‌లతోపాటు ఆఖరి చెల్లింపును 20వ సంవత్సరం చివర చెల్లిస్తుంది.

**గమనించ వలసిన అంశం**

మెచ్యూరిటీ క్లెయింతో పోలిస్తే సర్వైవల్ క్లెయిం ఏవిధంగా భిన్నమైనది.

రెండు రకాల క్లెయింలు సంభవించే పాలసీ రకాలకు సంబంధించిన ఉదాహరణ కొరకు ఆలోచించండి.

## A2 B బీమా చేసిన మొత్తాన్ని తగ్గించడం(పెయిడ్ అప్ విలువ)

కొన్ని సమయాల్లో పాలసీ యొక్క కాలవ్యవధి సమయంలో పాలసీదారుడు ఆర్థిక సమస్యలను ఎదుర్కొనవచ్చు మరియు ప్రీమియమును చెల్లించలేని పరిస్థితిలో ఉండవచ్చు. ఇలాంటి సమయాల్లో పాలసీని సరెండర్ చేయడానికి బదులు, పాలసీదారుడు దాన్ని పెయిడ్ అప్ పాలసీగా మార్చే సౌలభ్యాన్ని కలిగి ఉంటాడు. ఇలాంటి పాలసీల మెచ్యూరిటీ సమయంలో బీమా కంపెనీ అనుపాతంగా (proportionate) తగ్గించిన బీమా మొత్తాన్ని క్లెయిం రూపంలో చెల్లింపులు జరుపుతుంది.

## A2 C) డిస్కౌంట్ ఇవ్వబడ్డ క్లైయింలు

పాలసీ యొక్క మెచ్యూరిటీ తేదీకి ఒక సంవత్సరంలోపు పాలసీదారుడు తనకుండే ఆప్షన్లకు అనుగుణంగా చేసే క్లైయింసే డిస్కౌంటెడ్ క్లైయిం అని అంటారు.

## A2 D ఇన్‌స్టాల్‌మెంట్ల యొక్క కమ్యుటేషన్

యాన్యుటీ పాలసీలలో, రెగ్యులర్‌గా లేదా నియమితకాలానుసారంగా యాన్యుటీ చెల్లింపులు పొందడానికి ముందు వ్యక్తులు ఏకమొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు. దీన్నే కమ్యుటేషన్ అని అంటారు. పోగైన ఫండ్‌లో మూడోవంతు నిధులను వ్యక్తులు ఉపసంహరించుకునేందుకు సాధారణంగా బీమా కంపెనీలు అనుమతిస్తాయి. మిగిలిన మూడింట రెండువంతుల మొత్తాన్ని వ్యక్తులకు యాన్యుటీ చెల్లింపుల కొరకు ఉపయోగిస్తారు.

## A2 E వెస్టింగ్ సమయంలో యాన్యుటీ చెల్లింపులు

వెస్టింగ్ తేదీలో యాన్యుటీల విషయంలో, వార్షిక స్వీకర్తకు బీమా కంపెనీ ద్వారా రెగ్యులర్ యాన్యుటీ చెల్లింపులు ప్రారంభం అవుతాయి. ఈ చెల్లింపులు స్వీకర్తకు నెలవారీగా, త్రైమాసికంగా,అర్ధ వార్షికంగా లేదా వార్షిక ప్రాతిపదికన, పాలసీ యొక్క నియమనిబంధనలకు లోబడి జరుగుతాయి.

## A3 డెత్ క్లైయిం

బీమా చేసిన వ్యక్తి పాలసీ కాలంలో మరణించినప్పుడు, బీమా కంపెనీ, బీమా చేసిన వ్యక్తి యొక్క నామినీ/ లబ్ధిదారునికి అందించే బీమా మొత్తాన్ని డెత్ క్లైయిం అని అంటారు. హోల్ లైఫ్ పాలసీకు సంబంధించి, ఎప్పుడు ఇది సంభవిస్తుందన్న దానితో సంబంధం లేకుండా చెల్లింపులు జరుపుతారు, అంటే ఎలాంటి నిర్దిష్ట కాల పరిమితి ఉండదు. ఒకవేళ లాభసహిత పాలసీ అయితే, బీమా కంపెనీలు అప్పటి వరకు నిర్ధారించిన బోనస్‌లను కలిపి చెల్లిస్తాయి. ఒకవేళ పాలసీదారుడు ఏమైనా పాలసీ రుణాలను తీసుకుంటే, తుది చెల్లింపులు జరిపేటప్పుడు రుణబకాయి, వడ్డీ మరియు బకాయి పడ్డ ప్రీమియంలు మరియు వాటిపై వడ్డీని బీమా కంపెనీలు తగ్గించి మిగిలిన సొమ్మును చెల్లిస్తాయి.

**ఉదాహరణ**

అజయ్ ఇరవై సంవత్సరాలకు ఇరవై ఐదు లక్షల మొత్తానికి టర్మ్ బీమా పాలసీని కొనుగోలు చేశాడు. పాలసీ యొక్క 13వ సంవత్సరంలో అతడు మరణించాడు. ఇలాంటి సందర్భంలో బీమా కంపెనీ అజయ్ యొక్క నామిని/ లబ్ధిదారునికి రూ.25లక్షలను డెత్ క్లెయింగా చెల్లిస్తుంది.

**గమనించ వలసిన అంశం**

యులిప్ పాలసీలలో, బీమా చేసిన వ్యక్తి మరణించినట్లయితే, బీమా కంపెనీ బీమా చేసిన మొత్తం లేదా ఫండ్ విలువ, ఈ రెండింటిలో ఏది ఎక్కువైతే దాన్ని చెల్లిస్తుంది( లేదా కొన్ని బీమా కంపెనీలు పాలసీ యొక్క నియమనిబంధనలకు అనుగుణంగా ఫండ్ విలువ మరియు బీమా చేసిన మొత్తాన్ని, రెండింటిని కలిపి చెల్లిస్తాయి)

కొన్ని పాలసీలలో, వాటి యొక్క లాభాలు మరణ సమయంలో కాకుండా, పాలసీ తీసుకునే సమయంలో బీమా చేసే వ్యక్తి ఎంచుకున్న నిర్దిష్ట తేదీల్లో చెల్లించబడతాయి. ఉదాహరణకు, కుమార్తె యొక్క వివాహం లేదా కుమారుని యొక్క ఉన్నతవిద్య అనేది పాలసీ యొక్క లక్ష్యం అయితే, బీమా చేసిన వ్యక్తి మరణించినప్పుడు కాకుండా, నిర్దిష్ట తేదీ నాడు ఆయా చెల్లింపులు జరుపుతారు.

ఉదాహరణకు, పాలసీదారుడి కుమారుడు/ కుమార్తె 18 లేదా 21 సంవత్సరాలు చేరుకున్నప్పుడు

అయితే ఇది పాలసీ యొక్క నియమనిబంధనలకు మరియు ప్రపోజర్ ఎంచుకున్న ఆప్షన్‌లకు అనుగుణంగా ఉంటుంది

## A4) రైడర్ బెనిఫిట్

రైడర్ నియమనిబంధనలకు అనుగుణంగా ఏదైనా నిర్దిష్ట ఘటన జరిగినప్పుడు, బీమా కంపెనీ ద్వారా రైడర్ బెనిఫిట్ క్రింద చెల్లింపులు జరపబడతాయి, దీనికి ఉదాహరణ:

- యాక్సిడెంట్ డెత్ బెనిఫిట్(ఎడిబి): బీమా చేసిన వ్యక్తి ప్రమాదంలో మరణించిన సమయంలో ఈ రైడర్ కింద బీమా చేసిన అదనపు మొత్తం చెల్లించబడుతుంది
- తీవ్రంగా అస్వస్థతకు గురికావడం(సిఐ) - తీవ్ర అస్వస్థతకు సంబంధించి రోగ నిర్ధారణ కొరకు, ఈ రైడర్‌లోని నియమనిబంధనల ప్రకారం నిర్దిష్ట మొత్తం చెల్లించబడుతుంది. అస్వస్థత, నిర్దిష్ట కంపెనీ యొక్క తీవ్ర అస్వస్థత వ్యాధుల జాబితాలో ఉండితీరాలి. ( ఈజాబితా ఇన్స్యూరర్‌లను బట్టి మారుతుంటుంది)

- హాస్పిటల్ కేర్ రైడర్ కింద, బీమా చేసిన వ్యక్తి ఆసుపత్రి పాలైనప్పుడు, చికిత్స ఖర్చుల నిమిత్తం బీమా కంపెనీ, రైడర్ యొక్క నియమనిబంధనలకు లోబడి చెల్లింపులు జరుపుతుంది.

రైడర్లకు సంబంధించి మీ పరిజ్ఞానాన్ని తిరిగి గుర్తు చేసుకునేందుకు ఛాప్టర్ ఏడు, సెక్షన్ బి2ను ఒక్కసారి రిఫర్ చేయండి

## A5 చట్టబద్ధమైన క్లెయిం

క్లెయిం యొక్క సమాచారాన్ని బీమా కంపెనీ అందుకున్న తరువాత, క్లెయిం చట్టబద్ధమైనదా, కాదా అని ధృవీకరించుకుంటుంది. దీనిని ఈ దిగువ విధంగా పరీక్షించడం ద్వారా చేస్తుంది.

- ఘటన జరిగినప్పుడు బీమా పాలసీ అమల్లో ఉందా?
- బీమా చేసిన ఘటన జరిగిందా?
- ఒరిజినల్ పాలసీ డాక్యుమెంట్, పూర్తి చేసిన క్లెయిం పారం మరియు ఇతర అన్ని ఆవశ్యక పత్రాలు దాఖలు చేయబడ్డాయా?
- పాలసీదారుని వయస్సు మరియు  వాస్తవిక సత్యాల వెల్లడి పాలసీకి అనుగుణంగా ఉన్నాయా? బీమా క్లెయిం చెల్లింపు ప్రక్రియలో భాగంగా ఈ వివరాలు బీమా కంపెనీ ద్వారా పరిశోధన చేయబడతాయి.

### ఉదాహరణ

పాలసీదారుడు తన యొక్క సరైన వయస్సును ప్రకటించడంతోపాటు వయస్సుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు అందించబడినవా లేదా అని బీమా కంపెనీ పరిశోధిస్తుంది. ఒకవేళ  ఎర్లీ క్లెయిం(పాలసీ కొనుగోలు చేసిన లేదా పాలసీ పునరుద్ధరించిన  రెండు నుండి మూడు సంవత్సరాలలోపు) అయితే  మరింత మెరుగైన బీమా పొందడం కోసం, బీమా చేసిన వ్యక్తి ఏవైనా వాస్తవ సత్యాలు, ఉదాహరణకు తన యొక్క ఆరోగ్యానికి సంబంధించి లేదా ఇంతకు ముందునుండి ఉన్న అస్వస్థత గురించి మరుగున పెట్టాడా, అని బీమా కంపెనీ పరిశోధిస్తుంది.(వాస్తవ సత్యాలకు సంబంధించిన విషయాలని  గుర్తుకు తెచ్చుకోవాలంటే - వీటి గురించి ఛాప్టర్3, పార్టుఒకటి చూడండి)

క్లెయిం డిమాండ్ సరైన వ్యక్తుల నుండి వచ్చిందా? అంటే క్లెయిం మొత్తాన్ని పొందడానికి దరఖాస్తు ధృవీకరించబడిన వ్యక్తి నుండి వచ్చిందా? వీరు నామిని, న్యాయపరమైన వారసుడు లేదా అసైనీ మొదలైన వారు కావొచ్చు.

ఒక క్లెయిం చట్టబద్ధం కావడానికి పూర్తి చేయాల్సిన అన్ని లాంఛనాలు పూర్తి చేయబడ్డాయా?

**అవగాహన పెంచుకోవడానికి చేయవలసిన పని**

మీ కుటుంబం లేదా స్నేహితుల్లో ఎవరైనా, ఎప్పుడైనా జీవిత బీమా కంపెనీతో క్లెయిం దాఖలు చేసారేమో తెలుసుకోండి. ప్రక్రియ గురించి అడగండి మరియు క్లెయిం దాఖలు చేయడానికి అవసరమైన పత్రాలు ఏమిటో అడిగి తెలుసుకోండి

| |
|---|
| **ప్రశ్న 1.1**<br>క్లెయింల్లో ప్రధానమైన మూడు రకాలు ఏమిటి? |

## B) ఒక క్లెయిం ఎందుకు చెల్లుబాటు కాదు?

బీమా కంపెనీ పరిశోధన చేసిన తరువాత, క్లెయిం చెల్లుబాటు కాదని నిర్ధారించుకొన్నాక, చెల్లింపులు జరపాల్సిన అవసరం లేదన్న నిర్ణయానికి వస్తుంది.ఈ పరిస్థితి ప్రధానంగా మూడు రకాల పరిస్థితుల్లో తలెత్తుతుంది.

| | | |
|---|---|---|
| **పాలసీ అమల్లో లేదు:** | ఘటన జరిగినప్పుడు పాలసీ అమల్లో లేకపోతే, బీమా కంపెనీ క్లెయింను తిరస్కరిస్తుంది | ఉదాహరణ: అజయ్ ఇరవై సంవత్సరాల టర్మ్ పాలసీ తీసుకున్నాడు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ ఒకటిన అతడు యాన్యువల్ ప్రీమియంను చెల్లిస్తాడు. మూడో సంవత్సరంలో అతనికి తీవ్రమైన గుండెపోటు వచ్చింది. చాలా పెద్దమొత్తంలో ఆసుపత్రి బిల్లులు చెల్లించాల్సి రావడంతో అతడు సకాలంలో ప్రీమియం చెల్లించలేకపోయాడు. అతని యొక్క ఆర్థిక సమస్యలు ఊహించినదాని కంటే దీర్ఘకాలం కొనసాగాయి. గ్రేస్ పీరియడ్‌లోనూ అతడు తన యొక్క ప్రీమియంను చెల్లించలేకపోయాడు, అదే సమయంలో అజయ్ యొక్క ఆరోగ్యం క్షీణించడంతో అతడు మే15న మరణించాడు.<br>అజయ్ యొక్క నామినీ బీమా కంపెనీకి క్లెయిం చేశాడు, అయితే గ్రేస్ పీరియడ్‌లోనూ ప్రీమియం చెల్లించకపోవడం వల్ల బీమా అమల్లో లేదంటూ కంపెనీ క్లెయింను తిరస్కరించింది. |
| మినహాయించే నియమాలు అనువర్తించడం: | ఒకవేళ మరణం పాలసీ యొక్క కవర్ నుండి మినహాయించబడిన వాటి ద్వారా సంభవిస్తే క్లెయిం | ఉదాహరణ: బీమా పాలసీల్లో ఆత్మహత్య ద్వారా జరిగే మరణాలను పాలసీ యొక్క మొదటి సంవత్సరంలో మినహాయిస్తారు, కనుక మొదటి సంవత్సరంలో |

| | | |
|---|---|---|
| | చెల్లించబడదు. | ఆత్మహత్య చేసుకున్న పాలసీదారుని డెత్ క్లెయింను బీమా కంపెనీ తిరస్కరిస్తుంది. |
| మోసపూరితమైన క్లెయిం: | బీమా కంపెనీ యొక్క పరిశోధనల్లో ఏమైనా వాస్తవిక సత్యాలు, ఖాతాదారుడు పాలసీ తీసుకునే సమయంలో ఉద్దేశపూర్వకంగా మరుగున పెట్టినట్లు తేలితే, క్లెయింను తిరస్కరిస్తుంది. | ఉదాహరణ: బీమా చేసిన వ్యక్తి పాలసీ తీసుకునే సమయంలో, వయస్సును తప్పుగా డిక్లేర్ చేయడం లేదా ఏదైనా వ్యాధితో బాధపడుతూ, దానిని ఉద్దేశ్యపూర్వకంగా దాచినట్లయితే తప్పు వివరణ అనే కారణంగా బీమా కంపెనీ క్లెయింను తిరస్కరించే అవకాశం ఉంది. |

**అవగాహన పెంచుకోవడానికి చేయవలసిన పని**

ఇంటర్‌నెట్‌ను వెతికి, వివిధ కారణాల వల్ల క్లెయింలు చెల్లుబాటు కాదు అన్న ఆప్షన్ కారణంగా బీమా కంపెనీలు క్లెయింలను తిరస్కరించిన దానికి సంబంధించి కొన్ని ఉదాహరణలు కనుగొనండి, మరియు ఆ కేసులను అధ్యయనం చేయండి.

## C) మరణం తరువాత విధులు మరియు డాక్యుమెంట్ల రూపంలో రుజువు

మరణం గురించి స్పష్టంగా తెలియనంత వరకు, బీమా కంపెనీ, బీమా చేసిన మొత్తాన్ని చెల్లించదు. బీమా చేసిన వ్యక్తి మరణించిన తరువాత, మొదట జరగాల్సినది, బీమా చేసిన వ్యక్తి మరణించడాన్న విషయాన్ని బీమా కంపెనీకి తెలియజేయడం.నామినీ, అసైనీ, బంధువులు, ఆ వ్యక్తి యొక్క యజమాని,లేదా బీమా ఏజెంట్ ద్వారా ఈసమాచారాన్ని తెలియజేయవచ్చు.

అయితే బీమా కంపెనీకి ఈ సమాచారం సరిపోదు, బీమా కంపెనీకి రుజువు కావాలి. కేవలం మరణం మాత్రమే సంభవించడమే కాదు, ఆ వ్యక్తి బీమా కంపెనీలో బీమా చేసి ఉండాలి.

కనుక, క్లెయిందారుని యొక్క తదుపరి బాధ్యత బీమా కంపెనీ ఈ దిగువ పత్రాలను పొందిందన్న విషయాన్ని ధృవీకరించుకోవడం

- పాలసీ డాక్యుమెంట్( పోగొట్టుకున్న పాలసీలకు సంబంధించి సెక్షన్ ఈ ను గమనించండి)
- అసైన్‌మెంట్/ రీ అసైన్‌మెంట్ ఒప్పందాలు: ఒకవేళ పాలసీ అసైన్‌చేయబడితే, అప్పుడు సరైన వ్యక్తికి చెల్లింపులు జరిపామా లేదా అన్న విషయాన్ని బీమా కంపెనీలు తెలుసుకోవాల్సి ఉటుంది. (అసైన్‌మెంట్‌కు

సంబంధించిన మీ పరిజ్ఞానాన్ని మళ్లీ గుర్తు చేసుకోవడం కోసం ఛాప్టర్2, పార్టు2, సెక్షన్ హెచ్4బిను గమనించండి.)

- ఒకవేళ పాలసీలోవయస్సు ఇప్పటికే ధృవీకరించనట్లయితే వయస్సు ధృవీకరణ
- డెత్ సర్టిఫికేట్( మరణ ధృవీకరణ)
- క్లెయిందారుని స్టేట్‌మెంట్
- ఒకవేళ పాలసీ అసైన్ లేదా నామినేట్ చేయనట్లయితే న్యాయబద్ధమైన వారసుని యొక్క పత్రాలు
- బీమా కంపెనీ ద్వారా పంపబడిన డిశ్చార్జ్ ఫారంను విధిగా పూర్తి చేసి, సాక్షి సంతకంతో దాన్ని తిరిగి బీమా కంపెనీకి పంపాలి.

## C1 ఎర్లీ డెత్ క్లెయింలు

ఒకవేళ,పాలసీ రిస్క్ ప్రారంభమైన మూడు సంవత్సరాలలోపు లేదా పాలసీని పునరుద్ధరించిన మూడు సంవత్సరాలలోపు క్లెయిం జరిగితే, బీమా కంపెనీలు వీటిని సాధారణంగా ఎర్లీ డెత్ క్లెయింలుగా పరిగణిస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో కంపెనీలు ఎంతో సమగ్ర విచారణను జరుపుతాయి. ప్రపోజల్/ పునరుద్ధరణ సమయంలో వాస్తవ సత్యాలు ఏవీ మరుగునపరచలేదన్న విషయాన్ని ధృవీకరించుకునేందుకు అదనపు పత్రాలను కోరవచ్చు. ఈ పత్రాలు ఈ విధంగా ఉంటాయి.

- పాలసీదారుడు మరణించడానికి ముందు వైద్య సేవలందించిన డాక్టరు నుండి చివరగా వచ్చిన అస్వస్థత మరియు దాని చిక్సితకు సంబంధించిన వివరాలతో కూడిన స్టేట్‌మెంట్
- మరణించిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్చినట్లయితే, ఆసుపత్రి నుండి స్టేట్‌మెంట్
- మృతదేహాన్ని చూసి, అంత్యక్రియలకు హాజరైన వ్యక్తి నుండి స్టేట్‌మెంట్, యజమాని నుండి ( ఒకవేళ మరణించిన వ్యక్తి ఉద్యోగి అయితే)పాలసీదారుని యొక్క సెలవు వివరాలతో కూడిన స్టేట్‌మెంట్

ఒకవేళ బీమా చేసిన వ్యక్తి యొక్క మరణం, అసహజ మరణం అంటే ప్రమాదం,ఆత్మహత్య లేదా గుర్తు తెలియని కారణం వలన అయితే ఈ దిగువ రిపోర్ట్ లను పరిశీలించాలి.

- పోలీస్ ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్(ఎఫ్ఐఆర్)
- పంచనామా(శవపరీక్ష)
- ఫోరెన్సిక్ రిపోర్టు

- పోస్టుమార్టం రిపోర్టు
- మరణ విచారణాధికారి నివేదిక

లభ్యమవుతున్న ప్రాథమిక సాక్ష్యం ఆధారంగా, ప్రత్యేక దర్యాప్తుకు కూడా ఆదేశించవచ్చు.

**ఉదాహరణ**

అజయ్ ఇరవై ఐదు సంవత్సరాలకు ఇరవై ఐదు లక్షలకు ఎండోమెంట్ ఇన్స్యూరెన్స్ పాలసీని కొనుగోలు చేశాడు.

a) పాలసీ కొనుగోలు చేసిన మూడు సంవత్సరాల్లోగా అజయ్ మరణించాడు

అతని యొక్క మరణాన్ని జీవిత బీమా కంపెనీ  ఎర్లీ డెత్ క్లయింగా పరిగణిస్తుంది. క్లెయింను సెటిల్ చేయడానికి ముందు సాధారణంగా జరిపే పరిశోధన కంటే మరింత లోతుగా పరిశోధన జరుపుతుంది. సాధారణంగా అవసరమయ్యే పత్రాలు మరియు పూర్తి చేయబడ్డ క్లెయిం ఫారంతో పాటు, అజయ్ మరణించడానికి ముందు చికిత్స చేసిన డాక్టర్ నుండి సమాచారాన్ని సేకరించవచ్చు.

b) అజయ్ క్రమం తప్పకుండా అన్ని ప్రీమియంలు చెల్లించాడు మరియు పాలసీ యొక్క ఏడో సంవత్సరంలో మరణించాడు.

జీవిత బీమా సంస్థ, అతనియొక్క మరణాన్ని సాధారణ డెత్ క్లెయింగా పరిగణిస్తుంది. అజయ్ యొక్క నామినీ/ లబ్ధిదారుడు రెగ్యులర్ పత్రాలతో పాటు పూర్తి చేసిన క్లెయిం ఫారంను దాఖలు చేయాల్సి ఉంటుంది. బీమా కంపెనీ వివరంగా పరిశోధించకుండానే, చేయబడ్డ క్లెయిం చట్టబద్ధమైనదే అని భావించి, సాధ్యమైనంత తక్కువ సమయంలో క్లెయింను చెల్లిస్తుంది.

c) అజయ్ ఐదో సంవత్సరంలో ప్రీమియంలు చెల్లించలేకపోయాడు మరియు పాలసీ ల్యాప్స్ అయింది. అతడు ఆరో సంవత్సరంలో పునరుద్ధరించాడు మరియు ఏడో సంవత్సరంలో మరణించాడు.

సాధారణ డెత్ క్లెయింతో పోలిస్తే ఈ క్లెయింకు సంబంధించి భిన్నంగా వ్యవహరించాల్సి ఉంటుంది. పాలసీ యొక్క ఏడో సంవత్సరంలో మరణం సంభవించినప్పటికీ, పాలసీ పునరుద్ధరించిన సంవత్సరంలోపే మరణించడంతో జీవిత బీమా కంపెనీ, క్లెయింను  ఎర్లీ డెత్ క్లెయింగానే భావిస్తుంది,  బీమా కంపెనీ సాధారణ క్లెయిం కంటే భిన్నంగా ( సందర్భం -ఎ తరహాలో) విస్తృతంగా పరిశోధన చేపడుతుంది.

**ప్రశ్న 11.2**

డెత్ క్లెయింకు సంబంధించి ఎలాంటి పత్రాలు అవసరం?

**D) క్లెయిం చెల్లింపు**

సెక్షన్‌ఎలో మనం మెచ్యూరిటీ మరియు డెత్ క్లెయింల గురించి చూశాం. మరియు ఈ సెక్షన్‌లో వీటిని ఎలా సెటిల్ చేయాలో మరింత వివరంగా చూద్దాం. అంతకంటే ముందు..

క్లెయింల చెల్లింపుల విషయంలో నిర్దిష్ట చట్రంలో ఎలా వ్యవహరించాలి అన్నదానికి సంబంధించి ఐఆర్‌డిఏ రూపొందించిన మార్గదర్శకాలను చూద్దాం.

## D1 క్లెయింల సెటిల్‌మెంట్‌కు సంబంధించి ఐఆర్‌డిఎ మార్గదర్శకాలు

క్లెయింల సెటిల్‌మెంట్‌కు సంబంధించి ఐఆర్‌డిఎ మార్గదర్శకాలను రూపొందించిందని ఈ ఛాప్టర్ యొక్క పరిచయంలో మనం పేర్కొన్నాం. 2002 నాటి ఐఆర్‌డిఎ( పాలసీదారుని యొక్కప్రయోజనాల సంరక్షణ)నియమాలు ఈ దిగువ విధంగా ఉన్నాయి.

**జీవిత బీమా పాలసీకి సంబంధించి క్లెయిం ప్రక్రియ**

1. క్లెయింకు మద్దతుగా క్లెయిందారుడు సాధారణంగా దాఖలు చేయాల్సిన ప్రాథమిక పత్రాలను జీవిత బీమా పాలసీలో తెలియజేయవలెను.

2. జీవిత బీమా కంపెనీ, క్లెయింను అందుకున్న వెంటనే, ఎలాంటి ఆలస్యం లేకుండా ఆ క్లెయింను ప్రాసెస్ చేయడం ప్రారంభించాలి. ఏదైనా సందేహాలకు సమాధానాలు లేదా అదనపు డాక్యుమెంట్ల అవసరం ఉన్నట్లయితే, వాటిని ఒక్కొక్కటిగా కాకుండా, మొత్తంగా క్లెయింను అందుకున్న పదిహేను రోజుల్లోగా కోరవలెను.

3. సంబంధిత పేపర్లు మరియు వివరణలు అందుకున్న ముప్పైరోజుల్లోగా జీవిత బీమా పాలసీ కింద క్లెయింకు చెల్లింపు జరపవలెను లేదా సంబంధిత కారణాలు తెలియజేస్తూ వివాదాన్ని తెలియజేస్తారు. క్లెయిం యొక్క పరిస్థితులను పరిశోధించాలనేది బీమా కంపెనీ యొక్క అభిప్రాయం అయితే, అలాంటి పరిశోధనను బీమాకంపెనీ వీలైనంత త్వరగా, అంటే క్లెయిం దాఖలైన ఆరు నెలలలోగా పూర్తి చేయాలి.

4. చట్టంలోని సెక్షన్ 47కు లోబడి, క్లెయిం చెల్లింపులకు సిద్ధమైనప్పుడు, చెల్లింపులు జరపాల్సిన వ్యక్తిని వివిధ కారణాల వల్ల సరిగ్గా గుర్తించలేకపోయినట్లయితే, జీవిత బీమా కంపెనీలు, చెల్లింపుదారుని యొక్క సౌలభ్యం కోసం అలాంటి చెల్లింపులను నిలిపివేస్తాయి. షెడ్యూలు బ్యాంకుల్లోని సేవింగ్స్ అకౌంట్ల ద్వారా లభించే వడ్డీరేటుకు సమానమైన వడ్డీని ఈ మొత్తం ద్వారా పొందవచ్చు( అన్ని రకాల పత్రాలు మరియు సమాచారాన్ని అందించిన ముప్పై రోజుల్లో ఇది అమల్లోకి వస్తుంది.

5. సబ్ రెగ్యులేషన్ నాలుగులో పేర్కొన్న కారణాల మినహా మిగిలిన కారణాల వల్ల బీమా కంపెనీ, క్లెయింను ప్రాసెస్ చేసే ప్రక్రియ ఆలస్యం అయితే, బీమా కంపెనీ క్లెయిం మొత్తంపై, ఆ ఆర్థిక సంవత్సరంలో అమల్లో ఉన్న బ్యాంకు వడ్డీరేట్లకంటే రెండు శాతం ఎక్కువ అపరాధ వడ్డీ క్రింద చెల్లిస్తాయి.

క్లెయిం సెటిల్ మెంట్ ఏ విధంగా చేయాలో గమనించాము. కాబట్టి, ఇప్పుడు వివిధ రకాల క్లెయిం లు ఎలా ఉంటాయో చూద్దాం.

<u>ప్రశ్న 11.2</u> :

డెత్ క్లెయిం సెటిల్ చేయడానికి కావలసిన డాక్యుమెంట్లు ఏమిటి?

## D2 మెచ్యూరిటీ క్లెయిం

సాధారణంగా మెచ్యూరిటీ క్లెయింల సెటిల్మెంట్ లో బీమా కంపెనీయే ప్రక్రియ ప్రారంభిస్తుంది.. బీమా కంపెనీ తన వద్దనున్న రికార్డ్ ల ఆధారంగా, ప్రతీ నెలా మెచూర్ అయ్యే పాలసీలను గుర్తించి, పాలసీదారులకు సమాచారం అందిస్తుంది. సెక్షన్ C లో వివరించినట్లుగా, పాలసీదారుడు తదుపరి కార్యక్రమాన్ని చేబడతాడు. ఇన్స్యూరర్ సంతృప్తి చెందిన తరువాత మెచూరిటీ క్లెయిం సెటిల్మెంట్ ప్రక్రియను ప్రారంభిస్తాడు. క్లెయిం సెటిల్మెంట్ ప్రక్రియ ఈ క్రింది విధంగా ఉంటుంది.

ఒరిజినల్ పాలసీ బీమా కంపెనీలో ఇవ్వబడ్డదా? → పాలసీదారుడి యొక్క గుర్తింపు జరిగినదా. → డిశ్చార్జ్ ఫారం పూర్తిగా మరియు సరిగా నింపబడినదా? → పాలసీదారుడు యొక్క వయస్సు నిర్ధారణ జరిగినదా? దానికి సంబంధించిన డాక్యుమెంట్ ఇవ్వబడినదా? → పాలసీలో అన్ని ప్రీమియమ్లు చెల్లించబడినవా? మరియు, పాలసీ స్థితి అప్ టు డేట్ గా ఉన్నదా? → పాలసీలపై ఏవైనా అసైన్మెంట్ లు ఉన్నాయా?

పాలసీ మెచూరిటీ తేదీ నాటికి బీమా కంపెనీ క్లెయిం సెటిల్ చేయాలి.పాలసీదారుడి వద్దనుంచి సంతకం చేసి సరిగా నింప బడిన డిశ్చార్జ్ ఫారం రాగానే, పాలసీ మెచూరిటీ తేదీకి కొన్ని రోజుల ముందే పోస్టు డేటెడ్ చెక్‌ను పాలసీదారుడికి పంపిస్తుంది.

ఒకవేళ పాలసీ పోయినట్లయితే, అప్పుడు బీమా కంపెనీ ఇండెమ్నిటి ఆధారంగా క్లెయిం సెటిల్ చేసే అవకాశం ఉంది (సెక్షన్ E ను గమనించండి) ఎలాంటి భవిష్యత్తు అభ్యంతరాలు పాలసీ ద్వారా లేనప్పుడు మాత్రమే ఇది సాధ్యం

**పాలసీల అసైన్‌మెంట్**

**గమనించ వలసిన అంశం**

ఒకవేళ పాలసీపై చట్టబద్ధమైన హక్కును వేరేవారికి బదలాయించినట్లయితే, ఆ హక్కు ఎవరికి బదలాయించబడినదో ఆ వ్యక్తికి క్లెయింల చెల్లింపు జరుపుతారు.

చట్టబద్ధమైన హక్కు బదలాయింపు షరతులతో కూడినది మరియు మెచ్యూరిటీ సమయంలో హక్కు తిరిగి పాలసీదారునికి లభిస్తే, బీమా కంపెనీ చెల్లింపులను పాలసీదారునికి చేస్తుంది. అయితే అసైనీకి ఎలాంటి బకాయిలు లేవన్న విషయాన్ని ధృవీకరించుకోవాలి.

**గమనించ వలసిన అంశం**

**సెటిల్‌మెంట్ ఆప్షన్:** కొన్ని మెచ్యూరిటీ క్లెయింలు( ఉదాహరణకు యులిప్‌లు వంటి) పాలసీదారుడు ఎంచుకున్న మెచ్యూరిటీ తేదీ నాడు చెల్లించబడవచ్చు, లేదా చెల్లించకపోవచ్చు, కానీ తరువాత పూర్తి మొత్తంగా కాకుండా, వాయిదాపద్ధతిలో చెల్లించవచ్చు. దీన్నే సెటిల్‌మెంట్ ఆప్షన్ అని అంటారు. పాలసీ చెల్లింపులకు సంబంధించి మెచ్యూరిటీ కావడానికి చాలా ముందుగానే పాలసీదారుడు ఈ ఆప్షన్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. మెచ్యూరిటీ తేదికీ ముందు సెటిల్‌మెంట్ నిర్ణయం తీసుకుంటే, సెటిల్‌మెంట్ ప్రక్రియ, మెచ్యూరిటీ తేదీ తరువాత కొన్ని సంవత్సరాలపాటు కొనసాగుతుంది.

## D 3 సర్వైవల్ బెనిఫిట్ చెల్లింపులు

సర్వైవల్ బెనిఫిట్ చెల్లింపుల విషయానికి వస్తే, చెల్లింపుల ప్రక్రియ మెచ్యూరిటీ క్లెయింల చెల్లింపు తరహాలోనే ఉంటుంది. బీమా కంపెనీ ద్వారా చర్య తీసుకోబడుతుంది, మరియు ముందస్తుగా పోస్ట్ డేటెడ్ చెక్‌లు పంపబడతాయి.

ఒకవేళ పాలసీ పోయినట్లు తెలియజేస్తే, సర్వైవల్ బెనిఫిట్లను సెటిల్ చేయడానికి సంబంధించి ఎండార్స్ మెంట్ చేయడం కొరకు డూప్లికేట్ పాలసీ జారీ చేయబడుతుంది. మోసపూరితమైన క్లెయింలకు సంబంధించి సెక్షన్ 'ఈ' ను కూడా చూడండి.

## D4 డెత్ క్లెయింలు

మొదటి రెండు రకాల క్లెయింలవలే కాకుండా, బీమా చేసిన వ్యక్తి మరణించాడని బీమా కంపెనీకి తెలియజేసే హక్కుదారునితో ఇక్కడ ప్రక్రియ ప్రారంభం అవుతుంది. బీమా కంపెనీ సంబంధిత డాక్యుమెంట్ల ( సెక్షన్'సి' ను చూడండి)కోసం ఎదురు చూస్తుంది. క్లెయిం చట్టబద్ధమైనదని భావించినప్పుడు, బీమా చేసిన మొత్తాన్ని నిర్దిష్ట కాలవ్యవధిలోగా, నామిని లేదా లబ్ధిదారునికి పంపుతుంది, అంటే క్లెయింను సెటిల్ చేస్తుంది.

**ప్రశ్న 11.3**

ఐఆర్‌డిఏ మార్గదర్శకాలకు అనుగుణంగా, క్లెయింకు జరిగే బీమా కంపెనీ ఎంత కాలంలోగా దర్యాప్తును పూర్తి చేయాలి?

## E) మోసపూరితమైన క్లెయింలు

అసమంజసమైన ఆర్థిక లబ్ధి కోసం బీమాను ఉపయోగించుకునే ఉద్దేశపూర్వక చర్యను మోసపూరితమైన బీమాగా చెప్పవచ్చు. బీమా మోసాల్లో బోగస్ క్లెయింలు మరియు సత్యాలను తప్పుగా చెప్పడం ఉంటాయి.

### గమనించ వలసిన అంశం

### పాలసీ పోవడం

మెచ్యూరిటీ క్లెయింలు చేసేటప్పుడు జీవిత బీమా సంస్థలు అన్ని విధాలైన జాగ్రత్తలు తీసుకుంటాయి. కొన్నిసార్లు ఒరిజినల్ పాలసీ పోయినట్లు రిపోర్టు చేయబడుతుంది, మోసానికి ఎలాటి తావు లేదన్న విషయాన్ని ధృవీకరించుకునేందుకు అన్ని రకాలైన జాగ్రత్తలు తీసుకోవాలి.

ఉదాహరణకు రుణం కోసం ఆ పాలిసీని మరి ఎక్కడైనా తాకట్టు పెట్టి ఉండవచ్చు. అయితే పాలసీ పోవడం అనేది వాస్తవమైతే, ఇండెమ్నిటీ ఆధారంగా, జాగ్రత్త చర్యల్లో భాగంగా దినపత్రికల్లో ప్రకటన ఇవ్వడం ద్వారా క్లెయింను సెటిల్ చేయవచ్చు.

ఇండెమ్నిటీ అనేది స్టేట్‌మెంట్ రూపంలో ఉంటుంది, ఒరిజినల్ డాక్యుమెంట్ వెలుగులోకి వచ్చి, మరో వ్యక్తికి దానికి సంబంధించిన యాజమాన్య హక్కులున్నట్లు ఆధారాలుంటే, బీమా కంపెనీ ద్వారా చెల్లించిన క్లెయిం మొత్తాన్ని బీమా కంపెనీకి తిరిగి చెల్లిస్తానని క్లెయిందారుడు రాతపూర్వకంగా ఈస్టేట్‌మెంట్‌లో అంగీకరిస్తాడు.

## E1) మోసపు పర్యవసానాలు

ఒకవేళ మోసాన్ని గుర్తించలేక, మోసపూరిత క్లెయిం చెల్లించినట్లయితే, దీని యొక్క ప్రభావం ప్రత్యక్షంగా బీమా కంపెనీ, బీమా చేసిన వ్యక్తి మరియు మోసపూరిత క్లెయిందారులపై ఉంటుంది. దీని ప్రభావం ఈ విధంగా ఉంటుంది.

### a) మోసం కారణంగా బీమా కంపెనీపై ఉండే పరిణామాలు

బీమా కంపెనీలు మోసాలను గుర్తించడం మరియు నిరోధించే విషయాన్ని సీరియస్‌గా తీసుకోనట్లయితే అది కంపెనీ యొక్క లాభాలపై ప్రభావం చూపుతుంది. వారి యొక్క క్లెయిం ఖర్చులు పెరుగుతాయి, ఇది దాని యొక్క ప్రీమియములపై ప్రభావం చూపుతుంది. తద్వారా సంస్థకు మార్కెట్లో పోటీపడగల సామర్థ్యం తగ్గిపోతుంది. దీనికి అదనంగా క్లెయింల చెల్లింపు సమయంలో క్షుణ్ణంగా పరీక్షించరన్న భావన మార్కెట్లో బలపడుతుంది, ఇది మరిన్న మోసపూరితమైన క్లెయింలు దాఖలవ్వడానికి ఆస్కారమిస్తుంది.

### b) బీమా చేసిన వ్యక్తులపై మోసం యొక్క పర్యవసనాలు

మోసపూరితమైన క్లెయింలు చేసే వారి కారణంగా, ప్రతి ఒక్కరూ చెల్లించే ప్రీమియం ధరలు పెరుగుతాయి.బీమా చేసిన వ్యక్తులు పూల్‌కు గణనీయంగా ప్రీమియంలు అందించే విధంగా చూడాల్సిన బీమా కంపెనీ యొక్క సామర్థ్యం దెబ్బతింటుంది.

### c) మోసపూరితమైన క్లెయిందారునిపై మోసం యొక్క పర్యవసానాలు

మోసపూరితమైన క్లెయిం ద్వారా క్లెయిందారునికి చెల్లించడం అనే పర్యవసానం తేటతెల్లం. ఒకవేళ క్లెయిందారుడు మోసపూరితమైన క్లెయిం ద్వారా సొమ్మును పొందడంలో విజయవంతమైతే భవిష్యత్తులో ఇదే తరహా చర్యలకు తిరిగి పాల్పడే అవకాశం ఉంది.

## E2) డెత్ క్లెయింతో వ్యవహరించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు

డెత్ క్లెయింల్లోనే ఎక్కువ మోసాలు జరుగుతుంటాయి, కనుక వీటితో వ్యవహరించేటప్పుడు బీమా కంపెనీ ఎంతో జాగ్రత్తగా ఉండాలి. డెత్ క్లెయిం మోసపూరితమైనదని తెలియజేసే కొన్ని సూచనలు.

- మోసానికి సంబంధించిన సమాచారం ఒక అపరిచితుని ద్వారా అందడం, కుటుంబసభ్యులు లేదా బంధువులు లేదా లబ్దిదారుల ద్వారా ఎందుకు రాలేదని ప్రశ్నించడానికి కారణం ఏర్పడుతుంది.
- క్లెయింల చెల్లింపులో పురోగతికి సంబంధించి చాలా ఎక్కువ సార్లు విచారించడం కూడా అనుమానాలను తావిస్తుంది.
- వ్యక్తి మరణించిన మూడు సంవత్సరాల తరువాత డెత్ నోటిఫికేషన్ అందుకున్నట్లయితే, సందేహించడానికి ఆస్కారం ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో అన్ని వ్యవహారాలకు సంబంధించి మోస సంభావ్యతను నిరోధించేందుకు, ఎర్లీ డెత్ క్లెయింల వ్యవహారంలో జరిపే పరిశోధననే జరపాల్సి ఉంటుంది. క్లెయిం చేసుకోవడానికి గల కారణాలు సంతృప్తికరంగా లేనట్లయితే ఆ క్లెయింపై కాలవ్యవధితో కూడిన నిషేధాన్ని అమలు చేయవచ్చు.

బీమా కంపెనీలు మంచి విశ్వాసంతో, పాలసీదారుల యొక్క ప్రీమియములకు మరియు కంపెనీ యొక్క ఆస్థులకు ట్రస్టీలుగా క్లెయింలను సెటిల్‌మెంట్ చేయాలి., వీరు తీసుకునే చర్యలు మోసానికి అడ్డుకట్ట వేసే విధంగా ఉండాలి. సమతౌల్యాన్ని పాటించాల్సి ఉంటుంది.

## E3) మరణాన్ని ఆధారాల ప్రాతిపదిక పై ఊహించడం

క్లెయింను సెటిల్ చేయడానికి మరణ ధృవీకరణ పత్రం అవసరం అవుతుంది. అయితే ఒక వ్యక్తి ఎక్కడున్నాడో తెలియకుండా, అదృశ్యమైనట్లు కొన్నిసార్లు రిపోర్ట్ చేయబడుతుంది. జీవిత బీమా చేసిన అలాంటి వ్యక్తికి ఏమై ఉంటుంది, క్లెయింను చెల్లించాలా, లేదా ఇలాంటి అన్ని రకాల క్లెయింలు కూడా మోసపూరితమైనవని భీమా కంపెనీ అనుమానించాలా?

1872 ఇండియన్ ఎవిడెన్స్ చట్టంలోని సెక్షన్లు 107 మరియు 108లు మరణాన్ని ఆధారాల ప్రాతిపదిక పై ఊహించడం గురించి తెలియజేస్తాయి. ఈ చట్టం ప్రకారం, ఒక వ్యక్తికి సంబంధించి ఏడు సంవత్సరాలపాటు ఏవిధమైన సమాచారం అతనికి సంబంధించిన వ్యక్తులకు లేనట్లయితే ఆ వ్యక్తి మరణించినట్లుగా భావిస్తారు. జీవిత బీమా కంపెనీ యొక్క చర్యలపై ఈ దిగువ ప్రభావం ఉంటుంది.

- జీవిత బీమా చేసిన వ్యక్తి తప్పిపోయినట్లుగాను మరియు మరణించినట్లుగా భావించాలని ఒకవేళ నామినీ లేదా వారసులు కోరినట్లయితే, సంబంధిత కోర్టు నుండి డిక్రీ తీసుకురమ్మని కంపెనీ కోరుతుంది.
- అయితే, కోర్టు యొక్క డిక్రీతో సంబంధం లేకుండా బీమా చేసిన వ్యక్తి ఘోర ప్రమాదం లేదా దుర్ఘటన కారణంగా జీవించి ఉండే అవకాశం లేదనే బలమైన సాక్ష్యాలుంటే బీమా కంపెనీ తన స్వంత నిర్ణయాన్ని తీసుకోవచ్చు.
- మరణాన్ని కోర్టు ధృవీకరించే వరకు అవసరమైతే ప్రీమియంలను చెల్లించాల్సి ఉంటుంది. అయితే రాయితీ కింద బీమా కంపెనీ ఏడు సంవత్సరాలపాటు ప్రీమియంను రద్దు చేయవచ్చు, ఇది బీమా కంపెనీల యొక్క విచక్షణపై ఆధారపడి ఉంటుంది.

## F) చెల్లని, చెల్లుబాటు కాజాలని ఒడంబడికలు

బీమా కంపెనీ క్లెయింను తిరస్కరించడానికి ఒక కారణం, బీమాకు సంబంధించిన వాస్తవ ఒడంబడిక చట్టబద్ధం కానిది లేదా చెల్లుబాటు కానిది లేదా చెల్లుబాటు అయ్యేపరిస్థితి లేకపోవడం వలన – లాంటి ఏదో ఒక కారణం వల్ల బీమా కంపెనీ క్లెయిం చెల్లింపును పక్కన పెడుతుంది. ఈ రెండు పదాల అర్థం ఏమిటి, ఈ రెండింటి మధ్య ఉన్న తేడా గురించి ఈ సెక్షనులో మనం చర్చిద్దాం.

అనేక రకాల కారణాల వల్ల ఒడంబడిక చెల్లుబడి కాకపోవచ్చు లేదా పూర్తిగా చెల్లుబాటు కాకపోవచ్చు. చెల్లని ఒడంబడిక, ఏ విధంగానూ ఒడంబడిక కాదు కనుక, ఇరుపక్షాల మధ్య ఎలాంటి సంబంధం ఉండదు( వాస్తవానికి ఈ భావన ఎంతో భిన్నంగా ఉంటుంది). ఒడంబడిక చెల్లుబాటు కాకుండా ఉండే కారణాలు ఈ విధంగా ఉంటాయి.

| | | |
|---|---|---|
| తప్పు | ఒకవేళ ప్రధాన లోపం ఒడంబడిక యొక్క మూలాల్లోనే ఉంటే, పరస్పర అవగాహన లేకపోవడంతో, ఎలాంటి చట్టబద్ధమైన ఒడంబడిక ఉండదు | ఉదాహరణ: తాగి ఉన్న వ్యక్తి లేదా సరైన మానసిక స్థితి లేని వ్యక్తితో కుదుర్చుకున్న ఒడంబడిక చెల్లనేరదు, ఎందుకంటే ఆ వ్యక్తి ఒడంబడికలో ఉన్న నియమనిబంధనలు అర్థం చేసుకునే పరిస్థితిలో ఉండకపోవడమే దీని ప్రధాన కారణం. |
| చట్టబద్ధం కాని/ న్యాయబద్ధం కాని పరిస్థితులు | ఏదైనా న్యాయబద్ధం కాని పనికి మద్దతు పలికే విధంగా బీమాను తీసుకున్నట్లయితే అది చెల్లుబాటు కాదు. | ఉదాహరణ: ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకునేందుకు లేదా భర్త, భార్యను చంపాలన్న ఉద్దేశంతో ఆమె పేరిట జీవిత బీమాను తీసుకొని, జీవిత బీమా సంస్థ |

| | | |
|---|---|---|
| | | నుండి బీమా చేసిన మొత్తాన్ని క్లెయిం చేయడం |
| బీమాభిలాష లోపించడం | పాలసీ దారుడికి ఏవిధమైన బీమాభిలాష లేనట్లయితే, అది చెల్లనేరదని ప్రకటించబడుతుంది. | |

చెల్లుబాటు కాజాలని ఒప్పందంలో, ఇరువర్గాల్లో ఒక వర్గం ఒప్పందాన్ని పక్కన పెట్టేంత వరకు ఒప్పందం అమల్లో ఉంటుంది. బీమా ఒడంబడికలు వివిధ రకాల కారణాల వల్ల చెల్లుబాటు కాజాలవని ప్రకటించవచ్చు. ఉదాహరణలు

- నమ్మకాన్ని ఉల్లంఘించడం: దుర్వినియోగం మరియు వెల్లడించకపోవడం అనే కారణాల వల్ల బీమా కంపెనీ పాలసీ చెల్లుబాటు కాజాలదని ప్రకటిస్తుంది.
- వారెంటీని ఉల్లంఘించడం: బీమా కంపెనీ పాలసీ చెల్లుబాటు కాజాలదని ప్రకటించడాన్ని ఇది ధృవీకరిస్తుంది.

అయితే భారతదేశపు  చట్టాల ప్రకారం, నిధుల దుర్వినియోగం లేదా వెల్లడించకపోవడం ద్వారా పాలసీ చెల్లుబాటు కాజాలదని ప్రకటించే మినహాయింపు బీమా కంపెనీలకు ఉంటుంది. ఇది ఎంతో ముఖ్యమైనది, దీన్ని ఇప్పుడు పరిశీలిద్దాం

## F1 వివాద రహిత ఒడంబడికలు

ఒకవేళ ప్రపోజర్, ప్రతిపాదించే సమయంలో,  ప్రపోజల్ ఫారం లేదా వ్యక్తిగత స్టేట్‌మెంట్‌లో అసత్యాలు లేదా తప్పుడు స్టేట్‌మెంట్లు ఇచ్చినట్లయితే , లేదా వారు కొన్ని వాస్తవ సత్యాలకు సంబంధించి సమాచారాన్ని వెల్లడించకపోవడం వలన,,ఒడంబడిక చెల్లనేరదని మనం ఇప్పటి వరకు చూశాం. అంటే దీని అర్థం, పాలసీ ద్వారా లభించే లాభాలు అన్ని నిలిపివేయబడతాయి మరియు ప్రీమియం రూపంలో చెల్లించిన మొత్తాలు జప్తు చేయబడతాయి.

### గమనించ వలసిన అంశం

'అబ్ ఇనిషియో' అనేది లాటిన్ పదం, ప్రారంభం నుంచి అని దీని అర్థం. ఒక పాలసీ ఒడంబడిక 'అబ్ ఇనిషియో వాయిడ్' అని ప్రకటిస్తే, అది ఒడంబడిక కాదని మరియు ప్రారంభం నుంచి చెల్లుబాటు కాదని అర్థం మరియు ఒడంబడికకు చట్టబద్ధత లేకపోవడంతో క్లెయిం చెల్లించాల్సిన అవసరం లేదు.

అయితే ఈ పెనాల్టీ 1938నాటి బీమా చట్టంలోని సెక్షన్45కు లోబడి ఉంటుంది. ఈ విభాగం ద్వారా, రెండేళ్లపాటు అమల్లో ఉన్న పాలసీని, వాస్తవిక సత్యాలు మోసపూరితంగా పొందుపరిచారని రుజువు చేయడం ద్వారా కాకుండా ప్రపోజల్ మరియు ఇతర డాక్యుమెంట్లలో తప్పుగా లేదా కరెక్టు కాని స్టేట్‌మెంట్లు ఉన్నాయని వివాదాస్పదం చేయజాలం. సత్యాలను వెల్లడించడంలో చిన్నపాటి ఖచ్చితత్వం లోపించడం వల్ల కలిగే ఇబ్బందుల నుండి పాలసీదారులను సంరక్షించడానికి ఈ నిబంధనను ఏర్పరిచారు.

**<u>సెక్షన్ 45</u>**

రెండేళ్ల కాలవ్యవధి ముగిసిన జీవిత బీమా పాలసీలో, పాలసీదారుడు విధిగా వెల్లడించాల్సిన వాస్తవిక సత్యాలను పాలసీదారుడు మోసపూరితంగా వ్యవహరించి వాటిని వెల్లడించకపోవడం లేదా దాచిపెట్టడం, పాలసీని పొందే సమయంలో స్టేట్‌మెంట్‌లో పేర్కొన్న వివరాలు తప్పు అని అతనికి ముందుగా తెలుసన్న విషయం ఆధారం మినహా, జీవిత బీమా కంపెనీ, ప్రపోజల్ స్టేట్‌మెంట్ లేదా ఏదైనా మెడికల్ ఆఫీసర్ రిపోర్టు లేదా రిఫరీ లేదా బీమా చేసిన వ్యక్తి యొక్క స్నేహితుడు లేదా పాలసీ జారీ చేయడానికి దోహదపడ్డ ఇతర డాక్యుమెంట్లు సక్రమంగాలేవని లేదా అవి అసత్యమైనవని పేర్కొనజాలదు మరియు ఆ ఆధారంగా పాలసీని చెల్లుబాటు కాకుండా చూడలేదు.

**<u>కీలకాంశాలు</u>**

ఒక క్లెయిం చెల్లుబాటు కావాలంటే ఆవశ్యకమైనవి

క్లెయిం అనేది ఒడంబడికలో బీమా కంపెనీ చేసిన వాగ్దానాన్ని నెరవేర్చమని చేసే డిమాండ్

మెచ్యూరిటీ క్లెయిం అనేది బీమా చేసిన మొత్తం ప్లస్ జత అయిన బోనస్‌ల మొత్తం.

బీమా చేసిన వ్యక్తి లేదా ప్రతిపాదించిన వ్యక్తి (ఒకవేళ ప్రపోజల్ మరో వ్యక్తి జీవితం మీద అయితే, ఉదాహరణకు, కీ మ్యాన్ ఇన్సూరెన్స్, పార్టనర్‌షిప్ ఇన్సూరెన్స్ మొదలైనవి) లేదా అసైన్ చేయబడ్డ వ్యక్తికి పాలసీ యొక్క చివర/ మెచ్యూరిటీ సమయంలో చెల్లిస్తారు.

టెర్మినల్ లేదా అదనపు బోనస్ చెల్లించవచ్చు.

మనీ బ్యాక్ పాలసీల్లో , బీమా కంపెనీ పాలసీ యొక్క కాలవ్యవధిలో పాలసీదారులకు నిర్దిష్ట సమయాల్లో నిర్దిష్ట చెల్లింపులు జరుపుతుంది. ఈ చెల్లింపులను సర్వైవల్ బెనిఫిట్లు అని అంటారు.

బీమా చేసిన వ్యక్తి బీమా కాలంలో మరణించినప్పుడు, జీవిత బీమా కంపెనీ, బీమా చేసిన మొత్తాన్ని నామిని/ లబ్ధిదారుడు/ అసైనికి చెల్లించడాన్ని డెత్ క్లెయిం అని అంటారు,

క్లెయిం ఎందుకు చెల్లుబాటు కాదు?

బీమా కంపెనీ క్లెయింను చెల్లించడాన్ని నిరాకరించడానికి కారణాలు:

పాలసీ అమల్లో లేకపోవడం

ప్రత్యేక పరిస్థితిని అనువర్తించడం లేదా

క్లెయిం మోసపూరితంగా ఉన్నట్లు కనిపించడం

మరణం సంభవించిన తరువాత విధులు మరియు సమర్పించవలసిన డాక్యుమెంట్లు

క్లెయిందారుడు, బీమా చేసిన వ్యక్తి యొక్క మరణం గురించి జీవిత బీమా కంపెనీకి తెలియజేస్తాడు మరియు క్లెయింను సెటిల్ చేసుకోవడం కోసం సంబంధిత డాక్యుమెంట్లను అందిస్తాడు.

ఒకవేళ ఎర్లీ డెత్ క్లెయిం అయితే, సాధారణ డెత్ క్లెయింకు అవసరమైన డాక్యుమెంట్లతో పాటు అదనపు డాక్యుమెంట్లను జతచేయాల్సి ఉంటుంది.

క్లెయింలను సెటిల్ చేయడం

మెచ్యూరిటీ క్లెయింలకు సంబంధించి, మెచ్యూరిటీ తేదీకి ముందే జీవిత బీమా కంపెనీ ద్వారా ప్రక్రియ ప్రారంభించబడుతుంది.

పాలసీలో సరైన అసైన్‌మెంట్ చేసినట్లయితే, అసైనీకి చెల్లింపులు జరపబడతాయి.

సర్వైవల్ బెనిఫిట్ పేమెంట్‌కు సంబంధించి బీమా కంపెనీ ద్వారా చర్యతీసుకోబడుతుంది, బీమా కంపెనీ పాలసీదారులకు నిర్ధారిత తేదీ కంటే ముందుగా పోస్ట్ డేటెడ్ చెక్కులను పంపుతుంది.

ఐఆర్‌డిఎ, 2002నాటి ఐఆర్‌డిఎ(పాలసీదారుల యొక్క ప్రయోజనాల పరిరక్షణ) రెగ్యులేషన్ క్లెయింల సెటిల్‌మెంట్‌కు సంబంధించిన మార్గదర్శకాలను పేర్కొంది.

మోసపూరితమైన క్లెయింలు

సమర్థనీయం కాని మోసపూరితమైన చర్య ద్వారా ఆర్థిక లబ్ధి పొందడం కొరకు, బీమాను ఉద్దేశ్యపూర్వకంగా ఉపయోగించుకునే చర్యను బీమా మోసం అని చెప్పవచ్చు.

ఒకవేళ మోసాన్ని గుర్తించనట్లయితే, మోసపూరితమైన క్లెయింలు చెల్లిస్తే,దాని ప్రభావం బీమా కంపెనీ,వారి వద్ద బీమా చేసిన వారు మరియు మోసపూరిత క్లెయిందారులపై నేరుగా ఉంటుంది.

చెల్లని, చెల్లుబాటు కాజాలని ఒడంబడికలు

చెల్లుబాటు కాని ఒప్పందంలో ఇరుపక్షాల మధ్య ఎలాంటి సంబంధం ఉండదు.

పరిస్థితుల వల్ల పాలసీ చెల్లుబాటు కాని స్థితికి దిగువ వాటిని చేర్చవచ్చు.

- తప్పు
- చట్టబద్ధత, న్యాయబద్ధత లేని పరిస్థితులు మరియు
- బీమాభిలాష లేకపోవడం

చెల్లుబాటు కాజాలని ఒడంబడికలో ఇరువర్గాల్లో ఒక వర్గం పైదొలగాలని భావించే వరకు, అది అమల్లో ఉంటుంది

1938 నాటి బీమా చట్టంలోని సెక్షన్ 45 ప్రకారం, రెండేళ్లపాటు అమల్లో ఉన్న పాలసీని, వాస్తవిక సత్యాలు మోసపూరితంగా చేయబడ్డాయని రుజువు చేయడం మినహా, ప్రపోజల్ ఫారం మరియు ఇతర డాక్యుమెంట్లలో తప్పుడు లేదా కరెక్టుకాని సమాచారాన్ని అందించారన్న వాదన మీద పాలసీని వివాదాస్పదం చేయలేం.

**ప్రశ్నలు సమాధానాలు**

**<u>11.1</u>**

క్లెయింలు మూడు రకాలు

- మెచ్యూరిటీ క్లెయింలు
- డెత్ క్లెయింలు
- రైడర్ బెనిఫిట్లు

**11.2**

డెత్ క్లెయింకు మద్దతు పలికేందుకు అవసరమైన డాక్యుమెంట్లు:

- పాలసీ డాక్యుమెంట్
- అసైన్‌మెంట్/ రీ అసైన్‌మెంట్ డాక్యుమెంట్లు
- వయస్సు యొక్క ధృవీకరణ, ఒకవేళ వయస్సు నమోదు చేయనట్లయితే
- డెత్ సర్టిఫికేట్
- క్లెయిందారుని స్టేట్‌మెంట్
- పాలసీ అసైన్ చేయనప్పుడు లేదా నామినేషన్ చేయనప్పుడు న్యాయబద్ధమైన వారసునిగా కంపెనీ ద్వారా పంపబడ్డ డిశ్చార్జ్ ఫారంను పూర్తిగా నింపి, దాన్ని బీమా కంపెనీకి తిరిగి అందివ్వాల్సి ఉంటుంది.

**11.3**

ఐఆర్‌డిఏ మార్గదర్శకాల ప్రకారం, క్లెయిం దాఖలు చేసిన ఆరునెలల్లోగా బీమా కంపెనీ క్లెయింకు సంబంధించిన పరిశోధనను విధిగా పూర్తి చేయాలి.

## స్వీయ పరీక్షా ప్రశ్నలు

1. డెత్ క్లెయిం చెల్లుబాటు కావాలంటే అవసరమైనవి ఏవి?

2. బీమా కంపెనీ ఎలాంటి పరిస్థితుల్లో క్లెయింను చెల్లించడానికి నిరాకరించవచ్చు?

3. పాలసీ చెల్లని విధంగా దారితీసే పరిస్థితులు ఏవి?

4. మోసపూరితమైన క్లెయిం చెల్లించడం వల్ల పర్యవసనాలు ఏమిటి?

**మీరు తదుపరి పేజీలో సమాధానాలను పొందగలరు**

## స్వీయ పరీక్షా ప్రశ్నలకు సమాధానాలు

1. డెత్ క్లెయిం చట్టబద్ధం కావడానికి అవసరమైనవి:

- బీమా చేయడం జరగాలి
- బీమా చేసిన వ్యక్తికి ఘటన జరిగినప్పుడు పాలసీ అమల్లో ఉండాలి.

- అన్ని రకాల ఆవశ్యకమైన డాక్యుమెంట్లు, ఒరిజినల్ పాలసీ, పూర్తి చేసిన క్లెయిం ఫారం మరియు డెత్ సర్టిఫికేట్ మొదలైన వాటిని అందించవలెను.
- పాలసీదారుడు వయస్సు ధృవీకరణ పత్రాలను అందించడంతోపాటు సంబంధిత వాస్తవిక సత్యాలను వెల్లడించవలెను.
- క్లెయిం మొత్తం స్వీకరించడానికి ధృవీకరించబడ్డ వ్యక్తి నుంచి క్లెయిం రావడం మరియు
- అవసరమైన ఇతర అన్ని లాంఛనాలు పూర్తి చేయడం

2. బీమా కంపెనీ క్లెయింను ఈ కారణాల వల్ల తిరస్కరించవచ్చు.

- ఘటన జరిగినప్పుడు బీమా అమల్లో లేకపోవడం
- మరణానికి సంబంధించి మినహాయింపు ఘటన అనువర్తించడం లేదా
- మోసపూరితమైన క్లెయింగా పరిగణింపబడినప్పడు

3. పరిస్థితుల కారణంగా పాలసీ చెల్లుబాటు కాకుండా ఉండే పరిస్థితులు

- తప్పు జరగడం: ఒకవేళ ప్రధాన లోపం ఒడంబడిక యొక్క మూలాల్లోనే ఉంటే, పరస్పర అవగాహన లేకపోవడంతో, ఎలాంటి చట్టబద్ధమైన ఒడంబడిక ఉండదు
- చట్టబద్ధం కాని/ న్యాయబద్ధం కాని పరిస్థితులు:ఏదైనా న్యాయబద్ధం కాని పనికి మద్దతు పలికే విధంగా బీమాను తీసుకున్నట్లయితే అది చెల్లుబాటు కాదు.
- బీమాభిలాష లోపించడం: ఒకవేళ పాలసీ దారుడికి ఎలాంటి బీమాభిలాష లేనట్లయితే, అలాంటి పాలసీ చెల్లనేరదని ప్రకటించబడుతుంది.

4. ఒకవేళ మోసపూరితమైన క్లెయింను గుర్తించనట్లయితే, దాని యొక్క ప్రభావం బీమా కంపెనీ, బీమా చేసిన వారు మరియు మోసపూరిత క్లెయిందారుని ప్రత్యక్షంగా ఉంటుంది.

<u>**a) మోసం కారణంగా బీమా కంపెనీ పై ఉండే పరిణామాలు**</u>

బీమా కంపెనీలు మోసాలను గుర్తించడం మరియు నిరోధించే విషయాన్ని సీరియస్‌గా తీసుకోనట్లయితే అది కంపెనీ యొక్క లాభాలపై ప్రభావం చూపుతుంది. వారి యొక్క క్లెయిం ఖర్చులు పెరుగుతాయి, ఇది దాని యొక్క ప్రీమియంలపై ప్రభావం చూపుతుంది. తద్వారా సంస్థకు మార్కెట్లో పోటీపడగల సామర్థ్యం తగ్గిపోతుంది. దీనికి అదనంగా

క్లెయింల చెల్లింపు సమయంలో క్షుణ్ణంగా పరీక్షించరన్న భావన మార్కెట్లో బలపడుతుంది, ఇది మరిన్ని మోసపూరితమైన క్లెయింలు దాఖలవవ్వడానికి ఆస్కారమిస్తుంది.

**b) బీమా చేసిన వ్యక్తులపై మోసం యొక్క పర్యవసనాలు**

మోసపూరితమైన క్లెయింలు చేసే వారి కారణంగా, ప్రతి ఒక్కరూ చెల్లించే ప్రీమియం ధరలు పెరుగుతాయి.బీమా చేసిన వ్యక్తులు పూల్‌కు గణనీయంగా ప్రీమియంలు అందించే విధంగా చూడాల్సిన ఇన్స్యూరర్ యొక్క సామర్థ్యం దెబ్బతింటుంది.

**c) మోసపూరితమైన క్లెయిందారునిపై మోసం యొక్క పర్యవసానాలు**

మోసపూరితమైన క్లెయిం క్లెయిందారునికి చెల్లించడం తర్వాత పర్యవసానం తేటతెల్లం. ఒకవేళ క్లెయిందారుడు మోసపూరితమైన క్లెయిం ద్వారా సొమ్మును పొందడంలో విజయవంతమైతే భవిష్యత్తులో ఇదే తరహా చర్యలకు తిరిగి పాల్పడే అవకాశం ఉంది.